# శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానము

## ద్వారకాతిరుమల (చిన్నతిరుపతి) ప॥గో॥జిల్లా.,

### మన్మధ నామ సంవత్సర



# ద్వారకా తిరుమల (చిన్న తిరుపతి) క్షేత్ర మహత్యము

పుణ్యభూమియగు భరత ఖండంబు నందుగల దివ్య స్థలములలో "ద్వారకా తిరుమల క్షేత్రమ" పురాతనమై, పురాణ ప్రసిద్ధమై వెలసియున్నది. ఇయ్యది "స్వయంవ్యక్త" స్థలము ఈ క్షేత్రము పూర్వము వేంగిం రాజులచే పరిపాలింపబడిన ఆంధ్ర దేశములో పవిత్ర గౌతమీ– కృష్ణవేణీ పుణ్య నదుల మధ్య భాగమున "శేషాకారము" కలిగిన, రమణీయమైన కొండశిఖరముపై నున్నది. నిత్యము వేలకొలది యాత్రికులను ఆకర్షించుచున్న ఈ పుణ్యక్షేత్రము శేషాకృతి గల పర్వతము ఆదిశేషుని అవతారమనియు, భక్త సులభుండగు శ్రీ మహావిష్ణువు "శ్రీవేంకటేశ్వరులు" అను పేరుతో మానవులను తరింపజేయుటకై అర్చా రూపమున ఈ కొండపై త్రేతా యుగము నందావిర్భవించెననియు పురాణములు వక్కాణించుచున్నవి.

కలియుగంలో అవతరించిన పుణ్యస్థలము "పెద్ద తిరుపతి" యని ప్రసిద్ధికెక్కుటచే ఈ క్షేత్రము "చిన్న తిరుపతి" యనియు, ద్వారక మహర్షి యిచ్చట తపస్సు చేయగా, ఆ తపస్సునకు మెచ్చి శ్రీ మహావిష్ణువు తన పాదములను ద్వారక మహర్షి కిచ్చుటచే ఈ క్షేత్రమునకు "ద్వారకా తిరుమల" అనియు పేర్లు వచ్చినవి. ఇట్టి యీ పురాతన క్షేత్రము హిందూమత సంప్రదాయముల కాదర్శమయి, సేవించుకొనువారి నాపత్తుల నుండి కాపాడుచు, కోర్కెలను దీర్చు కల్ప వృక్షమై వెలుగొందుచున్నది. ఇచ్చట మ్రొక్కుబడులను చెల్లించి, కష్ట పరంపరలను దాటి సౌఖ్యముల నొందిన వారెందరో ప్రత్యక్ష సాక్షులు గలరు.

త్రేతాయుగములో ఈ క్షేత్రము నందు గల చతుర్భుజ విష్ణువును శ్రీరామచంద్రుని పితామహుడైన అజమహారాజు, తండ్రియైన దశరథ మహారాజు, శ్రీ రామచంద్రుడు వారి వారి కాలములందు సేవించుకొనిరి, దీనికి సమగ్రమైనపురాణ గాథను తెలిసికొనగోరువారలకు వేరుగా ప్రకటింపబడిన పుస్తకములు గలవు.

ఇచ్చట స్వయం వ్యక్తుడయిన శ్రీనివాసమూర్తి పాదములు (అధఃకాయము) పుట్టలో ఉండుటచే ఈక్షేత్రమున స్వామిని సేవించుకొను భక్తులకు పాదపూజ లభించుటకై సుమారు 200 సం॥ల క్రితం ధర్మ ప్రభువులు కలియుగ దైవమమైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారి సర్వాంగ సంపూర్ణమగు శిలా విగ్రహమును ఆగమ శాస్త్రానుసారముగా స్వయం వ్యక్తమగు ధ్రువమూర్తికి వెనుక భాగమున పీఠముపై ప్రతిష్ఠించిరి. ధృవమూర్తులు రెండు అగుటచే బ్రహ్మోత్సవములు ఏడాదికి రెండు సార్లు (వైశాఖ మాసములోను ఆశ్వయుజ మాసములోను ) జరుపబడుచున్నవి.

శ్రీ స్వామివారి సన్నిధియందు అలివేలు మంగతాయారు, ఆండాళ్ అమ్మవార్లు (శ్రీదేవి,భూదేవి) పూజింపబడుచునన్నారు. ప్రధాన దేవాలయములో తూర్పుముఖముగా ఈ అమ్మవార్లు, ధ్వజస్తంభము వద్ద స్వామి కెదురుగా గరుడ, భక్తాంజనేయస్వాముల ఆలయము మరియు ఆలయప్రాంగణముననే యాగశాలయు, వంటశాల, పరికర శాల (స్టోర్‌రూము) మొదలగునవికలవు.

ఈ ఆలయమునకు చుట్టూ పన్నిద్దరు ఆళ్వారుల ఆలయములు, ప్రాకారమునందు నాలుగు దిక్కులా నాలుగు గాలిగోపురములు ఉన్నవి. వీనిలో ముఖద్వారము వైపున గల గాలిగోపురం పెద్దది దీనికి 5 అంతస్థులు ఉన్నవి. ఆలయమునకు పడమరవైపు కళ్యాణకట్ట, కోవెలకెదురుగా మెట్లదిగువను కళ్యాణమండపము ఉన్నవి. గ్రామములో విలాసమండపము, క్షీరాబ్ధి మండపము, ఉగాది మండపము, దసరామండపము, సంక్రాంతి మండపము అను కట్టడములు వేరువేరు స్థలములో ఉన్నవి. పర్వదినములలో తిరువీధి సేవ జరిగినపుడు ఆయా మండపములపై స్వామిని వేంచేపు చేసి అర్చన ఆరగింపు ప్రసాద వినియోగము మొదలగునవి జరిపెదరు. ఇచ్చట యాత్రికులు సేవించుకొనవలసిన ఇతర దేవాలయములు చూడదగిన విశేషములు పెక్కుగలవు. మ్రొక్కుబడులను తీర్చుకొనుటకు పెద్ద తిరుపతి పోజాలని వారు ద్వారకాతిరుమలలో వేంచేసియున్న శ్రీ వేంకటేశ్వరస్వామిని దర్శించి తమ మ్రొక్కుబడులను ఇచ్చటనే తీర్చుకొనుచుండుట కూడా సాంప్రదాయసిద్ధమైయున్నది.

మైలవరం జమీందారులు సూరానేని వంశీయులు వంశపారంపర్య ధర్మకర్తృత్వము వహిస్తూ ఈ దేవాలయములో నిత్యోత్సవ, వారోత్సవ, పక్షోత్సవ, మాసోత్సవ, కళ్యాణోత్సవ, పవిత్రోత్సవాది మొదలగు అనేక ఉత్సవ కార్యక్రమములు వైఖానస ఆగమానుసారము జరిపించుచూ ఆలయ శోభను సర్వతో ముఖాభివృద్ధిని పెంపొందింపచేయుచున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు దేవాదాయ ధర్మాదాయశాఖ ద్వారా కార్యనిర్వహణాధికారిని నియమించి ఈ దేవాలయమును నిర్వహించుచుండగా ప్రస్తుతము శ్రీరాజా సూరానేని వేంకట సుధాకరరావు బహద్దర్ జమీందారు వారు ఫౌండర్ ఫ్యామిలి మెంబరు, ధర్మకర్తలమండలి అధ్యక్షులు గాను మరియు ఎస్.వి.పి.జె.గోపాలరావు వ్యవస్థాపక ధర్మకర్తలుగా వ్యవహరించుచు విశేషమైన సేవ చేయుచున్నారు.

# శ్రీ వేంకటేశ్వర స్వామి వారి శాశ్వత అన్నదాన ట్రస్ట్

ఆలయ ప్రాంగణంలోని అన్నదాన భవనములో ఉదయం 10 గంటలనుండి మధ్యాహ్నం 4 గంటలవరకు అపరిమితంగా ప్రతీ రోజు యాత్రికులకు ఉచిత భోజన సౌకర్యం ఏర్పాటు చేయడమైనది. సాధారణ రోజుల్లో 3000 మంది శని, ఆదివారం మరియు రద్దీ రోజుల్లో 5000 మంది ఈ సదుపాయము పొందుచున్నారు. భోజనం టిక్కెట్లు స్వామివారి కళ్యాణ మండపంలో ఇవ్వబడును. ఓభక్తుల సౌకర్యార్థం ప్రతీ శుక్రవారం రాత్రి గం॥ 7.00 నుండి ఉచిత భోజన సౌకర్యం ఏర్పాటు చేయడమైనది.

శాశ్వత అన్నదాన పథకము :

| | | |
|---|---|---|
| 1. మహా అన్నదాత | : | రూ. 3,65,000/-లు మరియు ఆపైన |
| 2. మహారాజ పోషకులు | : | రూ. 1,00,000/-లు మరియు ఆపైన |
| 3. రాజపోషకులు | : | రూ. 50,000/-లనుండి 1,00,000/- లోపు |
| 4. పోషకులు | : | రూ. 10,000/-లనుండి 50,000/- లోపు |
| 5. దాతలు | : | రూ. 10,000/- లోపు చెల్లించు వారు |

ఈ పథకమునకు భక్తులు సమర్పించు విరాళములకు సెక్షన్ 80 (జి) క్రింద ఇన్‌కం టాక్స్‌కు మినహాయింపు కలదు.

# శ్రీ వేంకటేశ్వర స్వామి వారి సంజీవిని ట్రస్టు

దేవస్థానము ఆధ్వర్యములో కుల, మత, వర్ణ విభేదాలు లేకుండా ఉచితముగా వైద్య సేవలు అందించుటకు సంజీవిని ట్రస్టు నెలకొల్పబడినది, క్యాన్సర్, గుండె, మెదడు, మూత్రపిండాలు మొదలగు వ్యాధులతో బాధపడుచూ ఖరీదైన వైద్యము చేయించుకోలేనివారికి మరియు శ్రీస్వామివారిని సందర్శించు భక్తులకు ఉచిత వైద్య సేవలు చేయుట ట్రస్టు ప్రధాన సంకల్పము.

కావున శక్తి కొలది విరాళములు చెల్లించగోరు దాతలు తమ విరాళములను కార్యనిర్వహణాధికారి, శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానము సంజీవిని మెడికల్ ట్రస్టు పేరున ద్వారకా తిరుమలలో చెల్లు విధముగా బ్యాంకు డి.డి./చెక్కు/యం.ఓ.ద్వారా పూర్తి వివరములతో పంపవచ్చును. పూర్తి వివరములకు దేవస్థానం కార్యాలయము నందు సంప్రదించగలరు.

# శ్రీ వేంకటేశ్వర స్వామివారి గోసంరక్షణ పథకం ట్రస్ట్

గోవు శరీరము సకలదేవతలకు నివాసస్థానమని మన శాస్త్రములన్నియు ఉద్ఘోషించుచున్నవి. గోమహిమ మహోన్నతమైనది గోవుయొక్క దర్శనము, స్పర్శనము, అర్చనము వలన సమస్త దేవతలను పూజించిన ఫలం దక్కుతుంది. గృహదోషాలు పోవాలంటే గోవును సేవించుకోవడం అన్నిటికంటే అత్యుత్తమమైన మార్గం మనకి ఒక్కొక్క గృహానికి ఒక్కో ధాన్యం చెప్పబడినది. అలా నవ ధాన్యాలను చెప్పారు. ఆయా రోజుల్లో ఆయా ధాన్యాలను, బెల్లము మొదలైన వాటితో కలిపి గోవుకు పెడితే ఆయా గృహాలబాధలు తొలగుతాయి. అన్ని వేదనలను తీర్చేది, సర్వదేవతలను తృప్తి పరచేది గోసేవ మాత్రమే. గోవు ఉన్న చోట భూతప్రేతాదులు, దిష్టి బాధలు వంటివి చేరవు. మనం గోవుని పెంచలేకపోతే వాటిని పోషించే గోశాలలకు వెళ్లి ఈ సేవలు చేయవచ్చు లేదా గోపోషణ చేసే అవకాశం ఉన్నవారికి గోవును సమర్పణ చేయవచ్చు.

గోవిందుని సేవలో గోపంచామృతములు అనంత శ్రేయోదాయకములై భాసిల్లాలని, భావించి ద్వారకాతిరుమలక్షేత్రములో అప్పటి కార్యనిర్వహణాధికారి వారు (6) ఆరు గోవులతో గోశాలను ప్రారంభించారు. ఆనాటి సంకల్పబలంతో గోసంతతి దినదినాభివృద్ధి చెందుతూ ఉంది. నేడు గోశాలనందు సుమారు 300 గోవులు గలవు. శ్రీ స్వామివారికి నివేదించి సమర్పించిన గోవులను దైవ ప్రసాదంగా భావించి పశుపోషణ పట్ల అనుభవం గలరైతులకు గోశాలలోని గోవులను సంబంధిత నియమావళికి లోబడి దత్తత ఇవ్వడం జరుగుతుంది.

దేవాలయ ప్రాంగణంలో సప్త మాతృకలరూపంగా సప్త గోకులం ప్రారంభించబడింది. అందు గోపూజలు నిర్వహించుట గ్రహ దోషణ నివారణకు భక్తులు గోవులకు నవధాన్యాలు, బెల్లం వగైరాలు పెట్టుటకు సదుపాయం కల్పించబడింది. భక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకొనగలరు.

**గోసంరక్షణ పథకంనకు విరాళములు ఇచ్చు దాతలకు ఇన్‌కమ్‌టాక్స్ యాక్ట్ లోని 80 (జి) కింద మినహాయింపు గలదు.**

# శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దీక్ష

**ద్వార కార్చాంఘ్రి పద్మాయ - శుభద్వారాయితాంఘ్రుయే।**
**శ్రీ శాయ జగదీశాయ - వేంకటేశాయ తే నమః ॥**

ద్వారకాతిరుమలలో శ్రీ వేంకటేశ్వరస్వామివారి దీక్ష అత్యంత ఆధ్యాత్మికత తత్త్వముతో శుభప్రదమైన మరియు శక్తివంతమైన యజ్ఞముతో సమానముగా ఆచరించే ఈ దీక్ష సకలఅరిష్టములను తొలగించి (భక్తుల) దీక్షాధారులసర్వాభీష్టములను తీర్చగలిగి స్వామివారి కృపాకటాక్షములు పొంది ముక్తిమరియు మోక్షములు ఏకైక మార్గముగా అవలంబించే ఈ దీక్షను స్వీకరించే ప్రతి భక్తుడు కూడా అద్భుతమైన దివ్యమైన మాటలతో చెప్పలేని దివ్యమైన దైవస్పర్శను పొందుతాడు.

ద్వారకతిరుమలేశుడు ఈ దివ్య మంగళ దైవసన్నిధానంలో భక్తితో కొలిచిన ప్రతి భక్తునికీ ఆపద్బంధువై ఆదుకునే ఆర్త రక్షణ పరాయణుడు. ఎల్లప్పుడు నిజమైన భక్తులకష్టాలు తీర్చడం కోసం... ఎదురుచూస్తూ ఉండే ఏకైక దైవం. ముందు క్రింద నున్న వేంకటేశ్వరస్వామి స్వయంభూ అంటే తెలిసినది "మహత్తర దైవ దివ్య శక్తులమయం- ఈ స్వయంభూస్వామి అసాధారణ, ఆధ్యాత్మికతతో కూడుకున్న శ్రీనివాసుడు... శ్రీ వేంకటేశ్వరస్వామి.. సాక్షాత్తూ ఆ శ్రీమన్నారాయణుడే అనుటకు ఎన్నో పురాణ ఆధారాలు ఉన్నా యి. యుగయుగాధీశుడు ఈ ద్వారకాతిరుమలేశుడు దర్శనమాత్రాన, దారిద్ర్యాన్ని పారద్రోలే ద్వారకాతిరుమలేశుడు. దివ్యమంగళ దైవ స్వరూపుడు భక్తులకు తెలియకుండానే భక్తులకష్టాలను భవ రోగాలను దూరంచేస్తూ అనుక్షణం రక్షిస్తూ భక్తులహృదయాంతరాళలో నిత్యం ఆసీనుడై మిమ్ములను సదా రక్షిస్తూనే ఉంటాడు.

శ్రీ స్వామి వారి మాలధారణ చేసిన భక్తులందరకు స్వామివారి కృపాకటాక్షములు లభించి సుఖ, దు:ఖాలకి అతీతులుగా, భవ సాగరములు దాటడానికి ద్వారకాతిరుమలలో వెలసిన శ్రీ వేంకటేశ్వరస్వామి వారే దారి చూపుతాడు. ఇది సత్యం. ఈ మాలాధారణలో భక్తులు తప్పక దివ్యమైన, భవ్యమైన, నవ్యమైన భక్తి మార్గాలు పయనిస్తూ ద్వారకాతిరుమలేశుని సన్నిధిలో పొంది అనుభూతులను చెప్పనలవి కాదు. ప్రతి భక్తుడు ఆధ్యాత్మిక చైతన్యం చెంది శక్తిమంతుడై జీవన పోరాటంలో ఎటువంటి ఆటంకాలు, కష్టాలు ఎదురైన తట్టుకొని భక్తితత్వంలో ప్రేమస్వరూపుడుగా మారి కుటుంబంతో, సమాజంలో వృత్తిలో, వ్యక్తిత్వంతో పరిణతి చెంది, నిర్భయుడై నిత్య నూతన స్వరూపుడై, నాశన రహితుడై ఇతరులకు ఇష్టుడై, సంతృప్తుడై, సేవాతత్పుడై, ప్రేమస్వరూపిగా భగవత్ స్వరూపమున తప్పక వెలుగొందుతాడు.

ఇంత దివ్యశక్తులుగలిగిన ఈ ద్వారకాతిరుమలేశుని సన్నిధి మహాపుణ్యక్షేత్రమని తెలుసుకొని ఆ స్వామిని తమ తమ దివ్య నేత్రములతో తప్పక స్వామి దర్శనానుభూతిని పొంది తప్పక తరిస్తారు. ఇదే మాలాధారణలోయున్న విశిష్టత మరియు దాగియున్న ఆధ్యాత్మిక సత్యం.


మలాధారణ, చేయిదలచుకొన్న మరియు చేసిన భక్తులందరికి శుభములు కలగాలని ఆకాంక్షిస్తూ...

కార్యనిర్వహణాధికారి

**దీక్షాధారణ, వివరములకు కార్యనిర్వహణాధికారి వారి కార్యాలయములో సంప్రదించండి**

# యాత్రికులకు సదుపాయములు

- ★ యాత్రికులకు విశ్రాంతి కొరకు విశాలమైన వాటర్‌ప్రూఫ్ షామియానాను తూర్పురాజుగోపురం వెలుపలఏర్పాటు చేయుట జరుగుచున్నది.
- ★ యాత్రికులసౌకార్యార్థం వేగేశ్న ఫౌండేషన్ (ఇండియా) వారిచే పదివేలలీటర్ల సామర్థ్యం గలశుద్ధిచేయబడిన చల్లటి త్రాగునీరు అందజేయుటకు వాటర్‌ప్లాంట్ ఏర్పాటుచేయబడి భక్తులకు అందజేయడం జరుగుచున్నది.
- ★ కేశఖండనశాలవద్ద స్నానపు వసతులు మరియు స్త్రీలకు ప్రత్యేకముగా స్నానపు గదులు మరియు బట్టలు మార్చుకొనుటకు వసతులు ఏర్పాటు చేయుట జరుగుచున్నది.
- ★ భక్తులసౌకార్యార్థము వారి సామానులు భద్రపరుచుకొనుటకు క్లాక్‌రూమ్ వసతి ఏర్పాటు చేయడం జరిగినది.
- ★ రూ. 10/–ల నామమాత్రపు రుసుముతో లాకర్ సదుపాయము గలవిశాలడార్మిటరీ సదుపాయమును గ్రామ ముఖ్య కూడలిలో ఏర్పాటు చేయడం జరిగినది.
- ★ స్వామివారి ఆలయ ప్రాంగణం నందు భక్తులసౌకర్యార్థం ప్రథమ చికిత్సా కేంద్రం ఏర్పాటు చేయడం జరిగినది.
- ★ ఈ దేవస్థానం భద్రతా ప్రమాణాలదృష్ట్యా 32+32 ఛానల్‌లు, 2 డివిఆర్‌లు ఏర్పాటు చేయబడినవి.
- ★ శ్రీ స్వామివారి దేవాలయమునకు కాలినడకన వచ్చు భక్తులకు ఉచిత శీఘ్ర దర్శనం మరియు భోజనం కల్పించడం జరుగుతుంది.
- ★ వృద్ధులకు, వికలాంగులకు ప్రత్యేకముగా దర్శనం వద్ద, అన్నదానం వద్ద, క్యూలైన్ ఏర్పాటు చేయడం జరిగినది.
- ★ శ్రీ స్వామివారి దర్శనానంతరం భక్తులందరికీ ఉచిత ప్రసాద వితరణ గావింపబడుచున్నది.
- ★ యాత్రికులు దేవాలయం దగ్గరగా ఉన్న శ్రీ స్వామివారి ఉప, దత్తత దేవాలయములు అనగా శ్రీ భ్రమరాంబమల్లేశ్వ స్వామివారి ఆలయం,
- ★ శ్రీ కుంకుళ్ళమ్మ అమ్మవారి ఆలయం, శ్రీ సంతాన వేణుగోపాలజగన్నాథ వేంకటేశ్వర స్వామివారి ఆలయం, శ్రీ సీతారామచంద్రస్వామివారి ఆలయం మరియు స్వామి వారి గోశాలపలభా యంత్రం, సుందర పుష్కరిణి మున్నగు విహార స్థలములు సందర్శించుటకు ఉచిత బస్సు సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగినది.
- ★ శ్రీ స్వామివారికి చెల్లించు విరాళములు మరియు శాశ్వత పూజా రుసుములు ఆన్‌లైన్‌లో అనగా మీ సేవ కేంద్రాలలో చెల్లించు సదుపాయం కల్పించబడినది.
- ★ భక్తులసౌకర్యార్థం దేవస్థాన పూర్తి సమాచారం www.dwarakatirumala.org పొందుపరచబడినది.
- ★ శ్రీ స్వామివారి దేవాలయమునకు విచ్చేయు భక్తులసౌకర్యార్థం అన్నదాన సదనం వద్ద ఉదయం 10.00 గంటలనుండి సాయంత్రం 4.00 గంటలకు అపరిమితంగా ఉచిత భోజన సౌకర్యం ఏర్పాటు చేయడం జరుగుచున్నది.



నిత్యార్జిత కళ్యాణము రుసుము : రూ॥ 1,000/-లు. నిత్యార్జిత కళ్యాణము జరిపించే భక్తులకు శంఖుచక్రనామాల కండువా, చీర, రవిక, శ్రీ స్వామివారి రాగి మాడప్రసాదము 5 లడ్డూలు, 1 పులిహోర, 1 శర్కరపొంగలి ప్యాకెట్టు, 6గురికి దర్శనము మరియు భోజనము ఏర్పాటు చేయబడును.

శాశ్వత కళ్యాణము : రూ॥ 15,000/-లు చెల్లించినచో ప్రతి సంవత్సరము అందుపై వచ్చే వడ్డీతో దాత కోరిన రోజున వారి గోత్రనామముతో శ్రీ స్వామి వారి కళ్యాణము జరిపించబడును.

శాశ్వత అష్టోత్తరం : రూ॥ 1,500/-లు చెల్లించినచో ప్రతి సం॥ దాత కోరిన ఒక రోజున అష్టోత్తర పూజ జరుపబడును.

శాశ్వత దధ్యోదన ప్రసాదం : రూ॥ 600/-లు చెల్లించనచో ప్రతి సం॥ దాత కోరిన ఒక రోజున దధ్యోదన ప్రసాదం వినియోగం జరుపబడును.

గమనిక, రూటు : ద్వారకాతిరుమల క్షేత్రము 5వ నెంబరు జాతీయ రహదారిలో ఏలూరు, రాజమండ్రి మధ్యన గల భీమడోలు జంక్షన్ నుండి 15 కి.మీ. దూరంలో ఉన్నది. అన్ని ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఏలూరు, తాడేపల్లిగూడెం స్టేషనులనందు ఆగును. తిరుమల, సింహాద్రి ఎక్స్‌ప్రెస్‌లు మరియు పాసింజర్ రైళ్ళు భీమడోలు రైల్వే స్టేషన్ నందు ఆగును. ఎ.పి.ఎస్.ఆర్.టి.సి. వారిచే ఏలూరు, తాడేపల్లిగూడెం, జంగారెడ్డిగూడెం మరియు ఇతర బస్సు డిపోల నుండి ద్వారకాతిరుమలకు బస్సులు నడుపుచున్నారు.

దగ్గరలోని విమానాశ్రయాలు : గన్నవరం నుండి 72 కి.మీ., రాజమండ్రి నుండి 85 కి.మీ. దూరంలో ద్వారకాతిరుమల కలదు.

**శ్రీ స్వామి వారి 'నిత్యార్జిత కళ్యాణము, సుప్రభాత సేవ, గోపూజ,అష్టోత్తరనామార్చన' సేవా టిక్కెట్లు రాష్ట్రములోని అన్ని 'మీసేవా' కేంద్రాల వద్ద ముందుగా రిజర్వు చేసుకొనే సదుపాయము కల్పించబడినది. కావున భక్తులెల్లరూ ఈ సదవకాశమును వినియోగించుకొనవలసినదిగా కోరడమైనది.**

# శ్రీ స్వామి వారి ఉప, దత్తత దేవాలయములు & విద్యా సంస్థలు

దర్శనీయ స్థలములు :

1. శ్రీ భ్రమరాంబామల్లేశ్వరస్వామి వారి ఆలయము (శివాలయము )
2. శ్రీ ఆంజనేయస్వామి వారి ఆలయము
3. శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయము
4. శ్రీ వేంకటేశ్వర జగన్నాధస్వామి వార్ల ఆలయము (లక్ష్మీపురం)
5. శ్రీ కుంకుళ్ళమ్మ వారి ఆలయము
6. శ్రీ రామమందిరము ద్వారకాతిరుమల

దత్తత దేవాలయములు, అనుబంధ సంస్థలు :

1. శ్రీ సీతా రామచంద్రస్వామి వారి ఆలయము (తూర్పుయడవల్లి)
2. శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయము, ఐ.ఎస్.జగన్నాధపురం
3. శ్రీ సత్యనారయణ స్వామి వారి ఆలయము, రంగాపురం
4. శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయము, శ్రీ భ్రమరాంబామల్లేశ్వరస్వామివారి ఆలయము, ఆంజనేయస్వామి వారి ఆలయము, మరియు కోటమహాలక్ష్మీ దేవి ఆలయము, మైలవరం
   శ్రీ వేంకటేశ్వరస్వామి వారి రాజా యస్.వి.ఆర్.జి.నరసింహారావు కళ్యాణమండపము మైలవరం.కృష్ణాజిల్లా.
5. శ్రీ కోదండరామస్వామివారి ఆలయము, భట్లమగుటూరు
6. శ్రీ కోదండరామస్వామివారి ఆలయము, కొత్తనాగులూరు
7. శ్రీ చెన్న కేశవ మరియు రామలింగేశ్వరస్వామి వార్ల ఆలయము, శనివారపుపేట
8. శ్రీ సంతానవేణుగోపాల స్వామి వారి ఆలయం, ఏలూరు.
9. అరెంపూడి వారిసత్రము, అన్నవరం. తూ॥గో॥జిల్లా

**దేవస్థానము వారిచే నిర్వహించబడుచున్న విద్యాలయములు, వైద్యాలయములు**

1. శ్రీ వేంకటేశ్వర వైఖానస ఆగమపాఠశాల, లక్ష్మీపురం
2. శ్రీ వేంకటేశ్వర సంస్కృతోన్నత పాఠశాల, ద్వారకాతిరుమల
3. శ్రీ వేంకటేశ్వర జూనియర్ మరియు డిగ్రీ కళాశాల, భీమడోలు
4. శ్రీ వేంకటేశ్వర జూనియర్ కళాశాల, కామవరపుకోట
5. శ్రీ వేంకటేశ్వర ఆయుర్వేద వైద్యశాల, ద్వారకాతిరుమల

## ఆర్జిత సేవలు :

| | |
|---|---|
| 1. నిత్య ఆర్జిత కళ్యాణము | : రూ. 1000/-లు |
| 2. వెండి గరుడ వాహనోత్సవము | : రూ. 500/- లు |
| 3. వెండి శేష వాహనోత్సవము. | : రూ. 500/- లు |
| 4. సువర్ణ తులసీ దళార్చన సేవ (బుధవారం మాత్రమే) | : రూ. 1,116/-లు |
| 5. స్నపన (శుక్రవారము మాత్రమే) | : రూ. 301/-లు |
| 7. అష్టోత్తర శతనామార్చన | : రూ. 130/-లు |
| 9. సుప్రభాత సేవ (ఒక్కరికి) | : రూ. 100/-లు |
| 10. అమ్మవారికి కుంకుమార్చన | : రూ. 58/-లు |
| 11. శీఘ్రదర్శనము | : రూ. 50/-లు |
| 12. వాహనము పూజలు | : రూ. 25,75,100 |

# శ్రీ స్వామి వారి విమాన గోపుర స్వర్ణమయ పథకం

ద్వారకా తిరుమల క్షేత్రము పురాణ ప్రసిద్ధమై త్రేతాయుగము నుండి దశరథమహారాజు శ్రీరామచంద్రమూర్తి మొదలగు పురాణ పురుషులచే ఆరాధించబడిన ప్రసిద్ధి పురాతన క్షేత్రము, ద్వారక మహర్షి తపః ప్రభావ ప్రకటితమయిన ఈ క్షేత్రమే చిన్నతిరుపతి. అట్టి ఈ క్షేత్రములోని శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయ విమానము (గుడి గోపురము)నకు బంగారు తాపడము చేయించాలని శుభ సంకల్పం చేయటం జరిగినది. శ్రీ స్వామివారి దర్శనం కాని వారు దూరం నుండే స్వామివారి గుడి శిఖరాన్ని దర్శించుకుంటేనే స్వామివారిని దర్శించిన పుణ్యం కలుగుతుందని శాస్త్ర వచనము. అట్టి పవిత్రమయిన శ్రీ ద్వారకాతిరుమలేశుని విమానగోపురానికి బంగారు తాపడం చేయటానికి వదాన్యులయిన భక్త శిఖామణుల నుండి దాతల నుండి భూరి విరాళములు బంగారం రూపేణ, ధనరూపేణ కోరబడుచున్నది. భక్తులు యధాశక్తి ఈ మంచి అవకాశాన్ని సద్వినియోగపరచుగలరు. దాతలు రూ. 1116/-లు ఆపై విరాళములు చెల్లించి చరిత్రలో శాశ్వతంగా నిలబడి ఉండే ఈ పరమ పావనము అయిన ఈ బృహత్కార్యము నందు తమవంతు సహకారాన్ని అందించి శ్రీ స్వామివారి కృపకు పాత్రులు కావలసినదిగా కోరుచున్నాము.

డిమాండ్ డ్రాఫ్ట్/చెక్కులు/పే ఆర్డరులను కార్యనిర్వహణాధికారి, శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానము, ద్వారకాతిరుమల, ప॥గో॥జిల్లా పేరున, ఆన్‌లైన్ ద్వారా నగదు పంపించుటకు కరెంట్ A/C.No. 010710100058873, IFSC Code : ANDBOOOO107, On Line Donations through web site Http://www.dwarakatirumala/org/ols.html ద్వారా మరియు ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కడైనా ఎ.పి.ఆన్‌లైన్ కౌంటర్స్ ద్వారా ఈ స్కీమునకు విరాళములు చెల్లించవచ్చును.

**గమనిక** : దాతలు బంగారము రూపంలో కూడ శ్రీ స్వామి వారి విమాన గోపుర స్వర్ణమయ పథకమునకు విరాళముగా ఇవ్వవచ్చును.

